గోమెన్నసాయి

వాకాటి పాండురంగరావు

"ఏయ్ పిల్లా! నీ పేరే మీ బాగోలేదు—"

ఒక్కక్షణం కుంపటి విసరడం మాని ఇటు తిరిగింది సరోజ. ఆ తిరగడంలో భుజంమీదుగా ముందుకొచ్చిపడింది ఆమెజడ.

"ఓహోహో" అనుకున్నాడు శేషగిరి ఆజడ విన్యాసాన్ని వీక్షించినవాడై.

"ఏమిటి?"

"ఏమీలేదు గానీ—ఇందాకా నేను వేయించిన ప్రకటన వినలేదూ?" భ్రుకుటి ముడిచింది సరోజ.

"అదేనోయ్......నీ పేరు నాకు నచ్చలేదు..... "ఓ క్షణం ఆగి, "ఆ......బొత్తిగా నచ్చలేదు......" అని ఒత్తి పలికాడు శేషగిరి.

వచ్చిన నవ్వును దాచుకుంది సరోజ.

"మరీ నియంతలా అణిచేస్తావేం ఆ నవ్వునూ—"

"కారణం ఉందిలెండి; నే నించక్కా నవ్వుతా నని మీ రన్నారుగా?"

"నేనేమిటి మీ బావగారు కూడా 'మా మరదలు నవ్వితే జలతరంగంమీద శంకరాభరణంలా వుంటుందోయ్'—అని మెచ్చేసుకున్నారు."

"మరే?...... అంచేత అంతోటి ఆభరణాల నవ్వులు ఉత్తినే పంచిపెట్టబడవు—"

"మరి?"

"సాయంకాలం సినిమాకు తీసుకెళ్ళాలి...."

"అలాగేనోయ్ అనూరాధా!"

"అనూరాధెవరూ?"

"అదే....నే నిందాక చెప్పబోయేసరికి నవ్వులూ—ఖరీదులూ అని బయలుదేరి నా ఏకాగ్రతనంతా నాశనం చేశావు—"

"సెలవివ్వండి....."

"—నీ పేరు మార్చాలి...."

"ఏం?"

"నాకు నచ్చలేదు—"

"ఎందుకనో—?"

"బాగులేదు కనుక—"

"'వనజ' అంటే బావుంటుందా మీకూ—" అని అతడి మొహంలోకి తొంగిచూసింది సరోజ.

"సందు దొరికితే చాలు మా ఆఫీసు టైపిస్టు నలా నమి లేస్తావెందుకూ?"

"పోనీ—'మిస్. మెంజీస్' అని పెట్టుకోనా?"

"ఛీ— మరీ భూతదయ లేకుండా పోతాంది నీకు!......ఆ అమ్మాయి ఎప్పుడో పెళ్ళికాకముందు నాకు ఉత్తరాలు రాసిందికదా—అని—"

"ఊ...రాస్తుంది.....రాస్తుంది ..... ఉత్తరాలేనా, ఇంకేవన్నా రాసిందా?" పరుషంగా వచ్చింది సరోజ స్వరం.

"ఉదాహరణకు?"

"ఏం—సెంటు రాయకూడదూ?"

నవ్వాడు శేషగిరి; "కాబట్టి సుందరమ్మా — నీ ప్రస్తుతపు పేరు తీసేసి అనూరాధ అని పెట్టుకో—"

"పెట్టుకుంటే నన్నేమని పిలుస్తారటా?"

"ముద్దుగా—రాధా—అనో, ముచ్చటగా—అనూ—అనో పిలుచుకుంటా—"

"ఈ పేర్లవెనుక మధురస్మృతు లేమయినా వున్నాయేమిటి?" అల్లరిజల్లులు కురిసే కళ్ళతో అడిగిందామె.

"పాహి పాహి! రాముడి తర్వాత రాముడంతటి ఏకపత్నీవ్రతుడిని నన్ను పట్టుకుని ఇలా అన్నావంటే నీకు శాపం తగులుతుంది, జాగ్రత!"

"ఏడిశారు!....ఒంటిమీద జంధ్యప్పోగయినా లేదు గాని శాపంట శాపం" అని కుంపటివైపు తిరిగింది సరోజ.

"మరీ 'క్ష్యాబా'లా మాట్లాడక—నీ మొగుడనేవాడు చెప్పిన మాట వినడం నేర్చుకో—" అని సలహా ఇచ్చాడు శేషగిరి.

"తమరు 'చైనా'లా మొండికెత్తక వెళ్ళి కూచుని పేపరు చదువుకోండి; ఆ తర్వాత కాంగోలో ఏమయిందో వ్యాసం రాసి చూపించండి..." అంది సరోజ కుంపట్లో నిప్పులు సరిచేస్తూ—

సరోజకు కోపం వస్తుంది; రావాలి; తాను పోగొట్టాలి—అదీ శేషగిరి వ్యూహం.... "ఏయ్ రాధా!'

"ఏమిటండీ మీ బాధ?"

"ఒక్క బాధకాదే రాధా! ఇది యొక బాధాఘోర గాథాగాధ!!....." అని శేషగిరి దీనంగా ఉపన్యాస ధోరణిలోకి దిగేసరికి, గిన్నెదించి, కుంపటిని మూలకు లాగేసి, ఇటు తిరిగి పద్మాసనం వేసుకుని, అరచేతి మీద మొహం ఆనించి, శౌనకాది మహామునుల్లా కూర్చుంది సరోజ.

శుకమహర్షిలా మొదలెట్టాడు వాళ్ళాయన: "మొట్టమొదటిసారి ఎగ్జిబిషన్‌లో నువ్వు మెరుపులా కన్పడ్డప్పుడు నువ్వు 'జ్యోత్స్న'వని నమ్మాను... బీచిరోడ్‌లో దీపస్తంభం ప్రక్కన నాకోసం నిలుచున్నప్పుడు నీ పేరు 'లత' అయితే ఎంత బాగుండునో అనుకున్నాను .... మన పెళ్ళిపత్రికలో నీపేరు చూడగానే 'కల్యాణి' అనాలనిపించింది.... ఆరోజు రాత్రి మనింటో కట్టేసిన దూడకు నువ్వు సపర్యలు చేస్తూంటే నిన్ను "కరుణా" అని పిలుద్దామని తోచింది..,.."

"ఊ....." అంది జ్యోత్స్న—లతా — కల్యాణీ కరుణ, మెరుస్తున్న కళ్ళతో.

"ఎందుకో— నిన్న రాత్రి నువ్వు ఎవరోకాదు, నా రాధవే అనిపించింది—పొద్దున్నే నీతో— ఆ మాట చెప్పాలనుకుని—"

'అనూరాధా!—'అని పిలిచారు; అంతేనా?

"పోనీ వీటన్నిటిలో ఏదయినా ఒక్కపేరు నెన్నుకోరాదూ?" అని సూచించాడు భర్త.

"నాకేదీ నచ్చలేదు—"

"అయితే నీకు నచ్చిన పేర్లు చెప్పు. వాటిలో నాకు ఇష్టమయిన దానిని చెబుతానూ—" అని రాజీపడ్డాడు శేషగిరి.

అరనిముషం ఆలోచించింది సరోజ.

"వాసవదత్త — ఎలా వుంది?" అని అడిగింది.

"వసపోసిన గిత్తలావుంది—"

"వాణీ—యో?"

"బాణీ బావులేదు"

"సుషమ?"

"విషమంగా ఉంది—"

"మంగళ—?"

"మరీ రేజర్ గుర్తుకొచ్చేలావుంది—"

క్షణం ఆగి పలికింది సరోజ. "పోనివ్వండి? ఇంకోరకం పేర్లు చెబుతాను. వాటిలో మీకు నచ్చింది తప్పకవుండి తీరుతుంది.

"నీ ప్రయత్నాలకు నా సహకారం ఎప్పుడూ వుంటుంది—" అన్నాడా ఆదర్శపురుషుడు.

"—వెంకటసుబ్బమ్మ—" అని పలికి పరీక్షగా శేషగిరిని చూసింది సరోజ. అతడు కళ్ళు మూసుకున్నాడు.

"లక్ష్మీనరుసు—"—ఇది విని చేతులతో చెవులు మూసుకున్నాడు శేషగిరి.

అతడి చేతిని బలవంతాన లాగిపారేసి చెవిలో చెప్పింది సరోజ—"అలిమేలుమంగ!—"

"అవు. అవు!! 'సరోజే' బాగుంది; ఎంతో బాగుంది—" అని కళ్ళూ చెవులూ తెరిచాడు శేషగిరి.

శేషగిరి నేడిపిస్తే తన చెవులు పిండుతాడు. అది సాకుగా అతడి ముక్కుపట్టి లాగొచ్చు—అదీ సరోజ పథకం.

"ఏబ్బే! 'సరోజా' మరీ పాతకాలం పేరండీ.... క్రొత్తదేదయినా పెట్టుకోవాలని నాకూ వుంది—"

"చాల్లేవమ్మాయ్ చాలు! ఏదో నేరక ఇందులోకి దిగాను.....ఇంకా లెంపలు వాయించడమెందుకూ?"

చిరునవ్వుల మువ్వలు గలగలలాడాయి.

"హుం.....రోజు రోజుకూ రెచ్చిపోతున్నావు.... నీ భర్త—అనగా నీ దేవుడు—ఇలా పరాజితుడై పశ్చాత్తాపం వగైరా పడిపోతుంటే సిగ్గూ — భక్తీ లేకుండా నవ్వుతావూ?"

"అది కాదండీ—ఆదివారం పొద్దున్నే నా పేరు మీదపడ్డారుకదా, తమ అభిధానాన్ని గురించి ఆలోచించారూ?"

ఆశ్చర్యంతో విండింది అబ్బాయి నయనయుగళం.

చిలిపిగా చెదిరింది అమ్మాయి అధరద్వయం.

"ఏమండోయ్......కాస్త అవధరించండి! 'శేష' అంటే 'మిగిలిపోయినది' అని అర్థమండి. 'గిరి' అంటే 'కొండ' అని తాత్పర్యమండి; మరేనం.. ఆ రెంటినీ కలిపి చెప్పుకుంటేనండీ—తమ నామానికి "మిగిలిపోయిన కొండ"అని టీక వస్తుందండి అణచుకోలేని సరోజ చెక్కిళ్ళలో కుంకుమ [illegible]ంచింది.

"—మిగిలిపోయిన కొండ కాకపోతే 'కుండ' అనుకో నాకేం—నీ మొగుడి పేరేగా!"

"మిగిలిపోయిన కుండ!! మిగిలి—పోయిన—కుండ" అని రెండుసార్లు అనుకుని "బాగుందిస్మండీ—'కొండ'కన్నా ఇదేనయం!" అంది సరోజ—అల్లరి మీద అమాయకత్వం పూసి.

"అంతగా నవ్వేయకోయ్.....ఆమాత్రం విద్య నాకూ వచ్చు.....కావాలంటే చెబుతా విను.... 'రోజా' అంటే 'గులాబీ పువ్వు!' తెలిసిందా.... 'స' అంటే—'తో'—అని అర్థం—"

"ఏదీ, మన—'చేతన్'—చే—తోడన్—తో—' యేనా?"

"ఆ—అదేగాని, నువ్వు చిన్నయసూరిలా అడ్డం రాకు......ఏం....ఆ రెండర్థాలూ కలిపి నీ పేరుకు నిలువునా భాష్యం చెబితే 'గులాబితో వుండునది' అనగా—'ముల్లు' అని తెలుతుంది"—అని విజయ గర్వంతో చూసిన శేషగిరి మరుక్షణం కెవ్వు



హెచ్చు ఇంజనీరింగు జ్ఞానమువల్ల హెచ్చురకము పంకాలు చేయబడుచున్నవి

అదే ఓరియంట్ విధానము



ఓరియంట్ పంకా

ఏండ్లతరబడి కంటికింపై పనిచేయుటలో ముందంజ

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లి., కలకత్తా-11

ASP-OGI-7

ఆంధ్ర, మైసూరు రాష్ట్రములకు డిస్ట్రిబ్యూటర్లు : "హిందూస్థాన్ డీలర్సు లిమిటెడ్ కెంపగౌడ రోడ్, బెంగుళూరు-9. తంతి : Dealhind, ఫోన్ : 70272.

కేరళ, మద్రాసు రాష్ట్రములకు డిస్ట్రిబ్యూటర్లు: ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్లు, శేకాట్స బిల్డింగ్, 26, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు-1 తంతి : Orient. ఫోన్: 4744 వాయిదాల పద్ధతిన తీసికొనుటకు క్రిందివారిని సంప్రదించండి :—

మాడరన్ డీలర్సు (ప్రై) లిమిటెడ్, కెంపెగౌడ రోడ్, బెంగుళూరు, ఫోన్: 70272, ఓరియంట్ క్రెడిట్ కార్పొరేషన్, 26, ఎర్రబాలుచెట్టి వీధి, మద్రాసు. ఫోన్: 4744, సేల్స & సర్వీసు, టి. డి. రోడ్, ఎర్నాకులం; ఫోన్ : 425. ట్రేడు ప్రమోటర్సు, గాంధీనగర్, పి. బి. నెం. 373, విజయవాడ-2; ఫోన్: 438; ఆర్. ఎమ్. ఎస్. & కో ప్రయివేట్ లిమిటెడ్, 5, పడమటి గోపురంవీధి, మదుర, ఫోన్: 671; ఆండవర్ ఎలక్ట్రిక్ స్టోర్సు, సేలం; మాడరన్ రేడియో సర్వీసు, కుంబకోణం; స్టార్ ఎలక్ట్రికల్ & జనరల్ ఏజన్సీస్, 2, తూర్పుకారి వీధి, తిరునెల్వేలి; హెచ్.ఐ. పర్చేసెస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్; వయర్లెస్ సేల్సు&సర్వీసు కో, 28, గవర్నమెంటు హాస్పిటల్ రోడ్, వేలూరు

మన్నాడు.

"ఏయ్, నన్నలా గిల్లావెందుకూ?"

"ముల్లనికదూ?" అన్న సరోజ వీపుపిడు ఒక్కటి వడ్డించి—"కొండనికదూ—అంచేత!" అని పంజాయిషీ ఇచ్చాడు శేషగిరి.

"ఇంతకూ ఈ పూట మన భోజనం ఎవరింటో?"—అంది సరోజ వీపు రుద్దుకుంటూ—

"కావాలంటే హోటలుకెళ్దాం; సాయంకాలం సినిమా అన్నావుగా, అలాగే అదీ కానిద్దాం....."

ఎందుకో ఎత్తుమారుతూందని తెలుసుకుంది కీ తల వూపింది సరోజ.

"ఆ ముదురువచ్చ చీరమీదకు నల్ల, జరీ బార్డర్ చోళి ఇవ్వాళే కొనుక్కుందాం—ఏం...."

"థాంక్స్!" అని—అతడి కళ్ళల్లోకి చూసింది సరోజ. ఆమె చూపుని తప్పించుకుంటూ శేషగిరి ఏదో నసిగినట్లనిపించింది.

"గొణక్కపోతే అదేదో వినపడేలా చెప్పరాదూ?"

"అబ్బే ఏముంది—ఏమీ లేదుగాని సరోజా నీ కింతభేక్కగా కాఫీ తయారుచెయ్యడం ఎవరు నేర్పారా అని నాకెంతో ఆశ్చర్యం వేస్తుంటుంది."

"ఓహో, ఇదన్నమాట కథ?" నవ్వుల పున్నమి ముందరి దశమిరేఖ మెరిసింది.

"నిజంగానే సరోజా, ఎందరెందరెందరో తయారు చేసిన కాఫీలు తాగానుకానీ నీలా అద్భుతంగా చేయ గల్గినవా రింకొక్కరు కన్పించలేదు నాకు—"

"కవిగారి అభిప్రాయం కనుక్కున్నాను, కానీ బొత్తిగా లాభంలేదు మహాశయా!..... ఎన్ని డొంక తిరుగుళ్ళవెంబడి వచ్చినా — మీకు రెండోసారి కాఫీ ఇవ్వబడదు" ఇహ దయ చెయ్యండి....."

"అబ్బే—రెండోసారి కాఫీ కావాలని నే నెప్పుడన్నానూ? ఏదో సెలవురోజుకదా, కాస్త తీరికవుంది కదా, కాఫీ నువ్వెంచక్కా చేస్తావో చెబుతాంకదా, ఎటూ దాన్నిగురించి చెబుతున్నప్పుడు దాంతస్సదియ్య ఉదాహరణకయినా ఓ అరగ్లాసెడు చేతిలో వుండడం బావుంటుందికదా—అని సూచించబోయానుగానీ—"

"సూచనలూ, యోచనలూ ఈ పూట ఫలించవు—" అని స్పష్టంగా చెప్పింది సరోజ.

"ఏం—?"

"ఏమేవిటి ఏం?.....నెలరోజులకింద మీరేం చెప్పారో గుర్తులేదూ?....'టీ' తాగితాగి కృష్ణమీనన్ ఆవళంగా కిందపడిపోయాడని చెప్పలేదూ—? కాఫీ తాగితాగి మీ హెడ్‌క్లర్కు 'అల్సర్'తో పోయాడని వివరించలేదూ? 'కేఫిన్' విషం లోపల చేరితే తర్వాత ఎక్స్‌రేలూ వగైరా యాతనలన్నీ పడాలని హెచ్చరించలేదూ—"

"ఆరోజేదో ఉసుపోక కబుర్లు చెబుతే-అలా కన్నాంబలా మీదికొస్తావేం—"

"చక్కగా గంటక్రింద గ్లాసెడు కాఫీ తాగి మళ్ళీ తయారయ్యారేం?"

"ఏం—ఎందుకవనూ, ఎందుకవనూ అంట? ఇది నా ఇల్లు; ఇది నా హోటలు; ఇది నా హక్కు; ఇది నా స్వరాజ్యం —" అంటూ పేరోగిపోయాడు శేషగిరి.

"అయితే?—"

"అయితే-? నాకుకాస్త-కుంఠెం—చాల తక్కువ-

యాకొద్దిగా కాఫీ కావాలి!!”

“ఓహో!”

“ఓహో ఏవిటి సోహో?- మాటలు చాలించి ‘యాక్షన్’—అనగా చర్య తీసుకొమ్మ’ లెమ్మ—”

“ఊ....ఇంకా?”

“ఫ్రా—సరోజినీ! బెఫెల్ ఇస్ట్ బెఫెల్!!”

“ఏ-వి-టీ?”

“బెఫెల్ ఇస్ట్ బెఫెల్—”

“అంటే?”

“ఆజ్ఞంటే ఆజ్ఞే—అని ఈ జర్మనువాక్య తాత్పర్యం; ‘ఫ్రా’- అంటే ‘శ్రీమతి’ అని అర్థం—” అని హిట్లర్ బట్లర్‌లో చిరునవ్వేశాడు శేషగిరి.

సరోజ లేచింది.

మన జర్మన్‌దెబ్బ కీవిడ అదిరిపోయింది; కాఫీ పొడుం డబ్బాదులను అలమారలోంచి తీసేందుకు లేచింది- అని భ్రమ పడ్డాడు నాయకుడు.

ఆమె అలమారకు తాళం వేసింది; శేషగిరి భిన్నం అయిపోయాడు.

తాళాలగుత్తిని చీరకొంగుకు ముడేసింది. కొంగునితీసి నడుములో చెక్కుకుంది. ఎడమ చేతిని నడుము కానించింది. నిల్చునే చేయి జాపింది; “బెఫెల్ ఈన్, నాట్ బెఫెల్! ఇహ లేవండి!”

“నీ జర్మనింగ్లీషు మిశ్రమం నీకా ఫీలాలేదు—” అని ఆమెచేతి నందుకుని లేచాడు శేషగిరి.

ఇంతలో వీధివైపునుండి ఎవరో బావురుమని అరుస్తున్నట్లు వినిపించగా అటు చెవిపెట్టాడు శేషగిరి. క్షణానికి రెండుసార్లు చొప్పున తన్నెవరో పిలుస్తున్నట్లు గ్రహించినవాడయి, వాయువేగంతో వెళ్ళి తలుపులు తీశాడు.

“ఓహో కోనేటిరావా!! రావోయ్ కోనేరూ, రా!”

“ఏరా అబ్బీ! ఇంకాస్సేపుంటే తలుపులు తీయించడానికి పోలీసుల్ని పిలిపించేవాడిని-” అని జోకు పారేసి, నవ్వేసి, కుర్చీ నలంకరించేశాడు కోనేటిరావు.

“ఏవిట్రా కోనేటం, ఇలా కొట్టుకొచ్చేశావేం.... అ......ఊ......కబుర్లేవిటి? విశేషాలేవిట-? మీ ఆవిడ పురుడోసుకునీసిందా? మీ తమ్ముడెక్కడో జాయినయ్యాట్టగా?—ఇల్లుగలావిడ మీ వాటామీద కొత్త పెంకుల్ని కప్పిందా—అసలు కప్పదా?— కార్యాలయంలో ఎడ్-క్లర్కేవంటాడూ-” అని తపతప ప్రశ్న లడిగేసి జవాబులు కూడా వినకుండా, వంటింటికేసి తిరిగి “సరోజా!” అని పిలిచాడు శేషగిరి.

తలుపువారకొచ్చి నిల్చుందావిడ.

“సరోజా! మా కోరావు, కోరావు— అని చెబుతుంటానే ఆ కోనేరే వీడు!!” అని కొటేల్యుడిలా నవ్వి—“కాస్త మా ఇద్దరికీ కాఫీ పట్టుకొస్తావూ?” అని ముగించాడు.

గిరుక్కున తిరిగిన సరోజవీపు చూస్తున్న శేషగిరికి “అబ్బే—ఇప్పుడు కాఫీ ఎందుకురా—” అన్న కోనేటి కంఠం వివ్పించింది.

“కాఫీ ఎందుకేవిటి నీ మొహం....అది మన హక్కు—” అన్నాడు శేషగిరి.

అర్థమయినట్లునవ్వేసిన కోరావు—“అదికాదోయి— ఇది కడుపా, కోనేరా? ఎన్నిసార్లు తాగడం-” అని నవ్వి, ఇందాక శేషగిరి ఏకరువుపెట్టిన ప్రశ్నలన్నిటికు వరుసగా సమాధానాలు వల్లిస్తున్నాడు—

సరోజ వెండిపళ్ళెంలో రెండు కప్పులు అందించి తెచ్చింది. తలవంచుకుని కోనాటి ప్రక్కనో కప్పుంచింది. ఘుప్పుమంది కాఫీ కమ్మదనం.

“మా ఆవిడ చేతి కాఫీ ‘ఏ-వన్’గా వుంటుందిరా నేరూ!” అంటూ సరోజకళ్ళల్లోకి చూశాడు శేషగిరి. ఆపాటి కావిడ అతడిప్రక్కన రెండో కప్పునుంచి లోపలికి వెళ్ళిపోవడం జరిగింది.

“మరే....కాఫీ అచ్చం కొబ్బరి నీళ్ళల్లా వున్నాయిరా శేషం! ఎంత అదుర్‌ష్టవంతుడివో!!”

గర్వంగా నవ్వుతూ తన కప్పులోకి చూసిన శేషగిరిచెంప ఫెళ్ళుమన్నట్లనిపించింది. లోన లెక్కడో సరోజ ఘల్లుమన్నట్లుకూడా అనిపించింది.

అతడి కప్పులో చిక్కటి పాలు తెల్లగా నవ్వాయి; కాఫీని చప్పరిస్తూ సమాధానాలు సాగించింది కోనేటిరావు కంఠం.

శేషగిరిబుర్ర తళుక్కుమంది.

“సరోజా!”

వచ్చింది.

“మా కాఫీలో మరీ ఇంత ఎక్కువ పంచదార వేశావేం?...ఓ గ్లాసుతో డికాక్షన్ తెచ్చిపెడతావూ?” అతివినయంతో అడిగాడు శేషగిరి.

‘అబ్బే .... నాదానిలో పంచదార సరిపోయిందే” అన్న కోనూరి స్వరం మహా యుద్ధంలోవున్న చెవి కాడిచెవి కందలేదు.

సరోజ వచ్చింది; తంగునపెట్టింది డికాక్షన్ గ్లాసును; తక్షణం వెళ్ళిపోయింది.

ఆ డికాక్షన్‌ని పాలతో కలిపి అరగిస్తూ “ఊ ....నే చెప్పానుకదుటోయ్.....కాఫీ తయారు చెయ్యడం—అన్నది ఒక పెద్ద-మహా-గొప్ప-కళ-” అన్నాడు శేషగిరి.

అవునన్నాడు కోనేరు; అదన్నాడు ఇదన్నాడు; ఎన్నో అని ఆఖరికి బయటికి ప్రవహించేశాడు.

లోపలికి నడిచాడు శేషగిరి.

వంటిల్లు మూసివుంది.

ఆ ప్రక్క గదిలో సోఫాలో కూర్చునుంది సరోజ. ఆమె మొహానికడ్డంగా దిన పత్రికవుంది.

పత్రికను లాగి పారేశాడు శేషగిరి. ఆమె కళ్ళు మూసుకుంది. నేలమీద ఆమె కాళ్ళ దగ్గర కూర్చున్నాడు.

“సరోజా!”

ఆమె కళ్ళు మూసుకునే వున్నాయి.

ఆమె తెల్లచీర నల్లంచును సరిచేస్తూ అన్నాడు “సరోజినీ! గోమెన్నసాయ్!!”

ఆమె కళ్ళుతెరిచింది. నోరు తెరవకనే ప్రశ్నించింది-

శేషగిరి చెప్పాడు:“జపాను భాషలో‘గోమెన్నసాయ్-’ అంటే— నన్ను క్షమించు— అని అర్థం—”

ఆమె కళ్ళు నవ్వుతున్నాయి—

“అవునోయ్!!”

ఇంక, వాళ్ళిద్దరిమధ్య

తానెందుకని

దూరం—

సిగ్గుపడి—

పోయింది! ★

అజీర్ణసుధ

స్త్రీలసమస్తవ్యాధులకు గ్యారంటీ. ప్రదరము, ఋతుశూల, అకాల బహిష్టు, అత్యుష్ణము, గుండెదడ, నడుము నొప్పులు మొ॥ హరించి బలము నిచ్చును.

ధర రు 3

ఇండియన్ మెడిసిన్ హౌస్, విజయవాడ - 2

మీరు చదవాలి

జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు :—____ రూ 3-50

యువతి :- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు____ రూ 3-50.

సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు____ రూ 3-50.

పోష్టు ఖర్చులు ఉచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి. పి. పోష్టుద్వారా మీయింటికి పంపబడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, (ఆంధ్ర)



పెప్స్ గొంతు మరియు గుండె బిళ్లలను మీరు సేవించేయడం మీ దగ్గు త్వరితంగాపోవును

మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి

సి. జె. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

సోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ, 86, నైనప్పనాయక వీధి, మద్రాసు-1.